




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 4 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 73 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఖండాంతరాలు దాటుతున్న తెలంగాణ ఖ్యాతి



## 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్

# ఎమర్జెన్సీ టీమ్స్

### వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు

### వర్షాకాల సన్నద్ధతపై సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,జూన్3:**

అనుకున్న సమయానికంటే ముందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



## రైతులకు రక్షణగా

# భూభారతి చట్టం

### రైతులను దగా చేసిన ధరణి పోర్టల్
### అత్యంత పారదర్శకంగా భూభారతి
### కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



ఖమ్మం,జూన్3:

రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం




## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో

# భూధార్

### భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వెల్లడి
### సర్వేయర్లను నియమించి భూముల సర్వే
### గత పదేళ్లపాటురైతులు నాని ఇబ్బందులుపడ్డారు
### ఎర్రుపాలెం రెవెన్యూ సదస్సులో మంత్రి తుమ్మల



ఖమ్మం,జూన్3:

మనుషులకు ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

### దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
### తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,జూన్ 3

: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే

## అభివృద్ధి, సంక్షేమం

# లక్ష్యంగా పాలన

### ఆర్థిక కష్టాలుఉన్నా అభివృద్ధి ఆగదం లేదు
### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,జూన్ 3:**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి పనులు ఆపకుండా, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో



# ట్రంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

### ఆపరేషన్ సిందూర్‌కు అందుకే బ్రేక్
### రాహుల్ గాంధీ విమర్శలు



**భోపాల్,జూన 3:**

ఆపరేషన్ సిందూర్ కొనసాగుతున్న సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్‌కాల్ రాగానే ప్రధాని నరేంద్ర మోదీ సరెండర్ అయ్యారని ఆరోపించారు. భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో మంగళవారం నాడు జరిగిన పార్టీ సదస్సులో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ-ఆర్ఎస్ఎస్ నేతలపై చిన్న ఒత్తిడి వచ్చినా సరే భయపడి పారిపోతారని అన్నారు. ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి చెప్పగానే మోడీ సరెండర్ అయ్యారని విమర్శించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1971 సంక్షోభంలో నిర్ణయాత్మక వైఖరి ప్రదర్శించారని రాహుల్ గుర్తుచేశారు. 1971లో అమెరికా సెవెన్త్ ఫ్లీట్ వచ్చినప్పుడు, నేను ఏమి చేయాలో అదే చేస్తానంటూ ఇందిరాగాంధీ చెప్పారని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్,

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఇప్పటివరకు రూ.6,500 కోట్లు- చెల్లిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ.17,000 కోట్లు- రుణమాఫీ చేసిన దానికంటే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే రూ.21,000 కోట్లు- మాఫీ చేసి 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అంతేకాదు, రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించిన ఘనత కూడా ఇందిరమ్మ ప్రభుత్వదేనన్నారు. రైతు భరోసా పథకాన్ని గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత మెరుగైన విధంగా అమలు చేశామన్నారు. త్వరలోనే మళ్లీ రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు- ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన మొత్తం రూ.8.19 లక్షల కోట్ల అప్పుల బాధ్యతను తమ ప్రభుత్వం మోస్తూనే, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారికి విడతల వారిగా 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, ప్రజల మద్దతు లేకుండా రాజకీయంగా హడావుడి చేసే నేతలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముజ్జుగూడెంలో ఏర్పా-టైన పశువైద్యశాల నిర్మాణం, విధులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.

## ఆధార్ కార్డు లాగే భూములకు త్వరలో

# భూధార్

ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం సదస్సుకు మంత్రులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల సదస్సులో మాట్లాడుతూ.. కంప్యూటర్ లో భూధార్ నంబర్ కొట్టగానే అన్నివివరాలు వస్తాయని, లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని చెప్పారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులను నిమమిస్తున్నామని, రెవెన్యూ అధికారులు గ్రామాల్లోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. భూమి సమస్యలకు పరిష్కారాలు అభించక పదేళ్లపాటు రైతులు ఇబ్బంది పడ్డారని తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రైతుబంధు రూ. 7600 కోట్లు- చెల్లించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ ఇచ్చే స్థితిలో కూడా లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు రైతులకు అన్ని వనరులు అందిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదని, అధికారులను అక్కడికే వెళ్లొద్దని ఆదేశించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నష్టపోయిన రైతులకు నేరుగా పరిహారాలు అందించామని చెప్పారు. వ్యవసాయ యాంత్రికీకరణ, పంటల భీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలకు రాష్ట్ర వాటా విడుదల చేయకుండా కేంద్రం 2,500 కోట్లు- ఆపేయడాన్ని విమర్శించారు. గతంలో రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతలుగా 2014లో ప్రకటించి 2018లో సగం మందికే చెల్లించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం రూ. 40,683 కోట్ల వ్యయం చేసి, మద్దతు ధరలు కల్పించిందన్నారు. సన్న రకాలకు ఎకరాకు రూ. 500 బోనస్ ప్రకటించి, పీడీఎస్ ద్వారా పంపిణీ ద్వారా పేద రైతులకు మేలు చేసినట్లు వివరించారు. కందులు, సోయాబీన్, జొన్న వంటి పంటల దిగుబడుల పరిమితిని పెంచి ప్రభుత్వమే కొనుగోలు చేసిందని తెలిపారు. రైతు భీమా కొనసాగిస్తూ, 2023 కంటే ఎక్కువ మంది రైతులను భీమా పరిధిలోకి తీసుకురాగలిగామని చెప్పారు. రైతుల ప్రీమియంలను కూడా ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. మట్టి పరీక్షలు, శిక్షణ కార్యక్రమాలు, డ్రిప్ పరికరాల పంపిణీ వంటి అన్ని పథకాలు పునరుద్ధరించామన్నారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి రైతు పేరుతో విషప్రచారం చేస్తున్నారని, ఇది ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. గత పదేళ్లలో రైతు సంక్షేమానికి తిలోదకాలు ఇచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వాన్ని నిందించడం సిగ్గుచేటన్నారు. ఇది పవిత్ర మైన కార్యక్రమమని, ఇది శుభసూచకమని, ఇదొక విప్లవాత్మకమైన కార్యక్రమమని అన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే భూ భారతిని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. దొంగ పాస్ బుక్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాల్సిన పరిస్దితి ఏర్పడిందని, చెరువులు రహదారులు డొంకలు అన్నీ ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల సమయంలో ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, ప్రజలకు ఇచ్చిన మాట మేరకు భూ భారతి తెచ్చామని మంత్రి చెప్పారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దేశ చరిత్రలో నిలచిపోతారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చారని, తమకు రాజకీయం, అధికారం శాశ్వతం కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే తమకు ముఖ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతాంగానికి రూ. 36 వేల కోట్లు వారి అకౌంట్లలో వేశామన్నారు. అనవసరమైన ఖర్చులు తగ్గించి క్రమశిక్షణతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనేది తమ అందరి కోరిక అని, నిక్కచ్చిగా నిర్భీతిగా ధైర్యంగా పాలన చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రహదారుల నిర్మాణం, విశాలమైన రహదారుల నిర్మాణంతో అభివృద్ధి సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. దేశచరిత్రలో భూ భారతి చట్టం నిలవబోతోందని, భారత దేశంలో అత్యధిక పంట పండించింది తెలంగాణ రైతాంగమని, దేశానికి అన్నం పెట్టేది రైతాంగమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రభాగంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని, ప్రజలు ఇచ్చిన శక్తి, ధైర్యంతో ముందుకు వెళుతున్నామని మంత్రి వ్యాఖ్యానించారు. రెవెన్యూ శాఖలో ఉన్న ఇబ్బందులు కష్టాలు ఈ భూ భారతి చట్టంతో పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. భూ సమస్యలన్నింటికీ భూ భారతి శాశ్వత పరిష్కారమని అన్నారు. అసాధ్యమైన వ్యవస్థలను సరిదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత పాలకుల హాయాంలో ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

## ఖండాంతరాలు దాటుతున్న తెలంగాణ ఖ్యాతి

### అందాల పోటీలతో తెలంగాణ రైజింగ్ తెలిసింది
### వీటిని నిర్వహించడంతో ప్రభుత్వానికి పేరు
### చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్ బ్రదర్స్
### మంత్రులు పొన్నం, జూపల్లిల విమర్శలు

హైదరాబాద్,జూన్ 3: తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీ-ఆర్, హరీష్‌రావులకు సవాల్ చేస్తున్నా.. దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. అందాల పోటీలకు రూ. 200 కోట్లు- ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు- నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు. కేటీ-ఆర్, హరీష్‌రావు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజులు సమయం ఇస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మరోసారి ఆయన సవాల్ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సెక్రటేరియట్ మీడియా పాయింట్ మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలు విజయవంతం అయ్యాయని, ఇందుకు తోడ్పాటు- అందించిన అందరికి మంత్రి కృతజ్ఞతలు చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా తెలంగాణ టూరిజంను ప్రపంచానికి పరిచయం చేశామని, అంతర్జాతీయ పోటీ-లను చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రం చేయగలదని నిరూపించామన్నారు. మిస్ వరల్డ్ పోటీ-ల నిర్వహణతో ఒలంపిక్స్ జరపగలమని నిరూపించామన్నారు. దీనికి ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి... విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీ-లకు రూ. 31 కోట్లు- ఖర్చు అయిందని.. స్పాన్సర్ల ద్వారా రూ. 21 కోట్లు- వచ్చాయని, మరో రూ. 12 కోట్లు కమిట్‌మెంట్ ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 10 కోట్లు- మాత్రమేనని చెప్పారు. విపక్షాల విమర్శలను చూసి నవ్వాలో.. ఏడ్వాలో.. తెలియడం లేదన్నారు. ఒక్కో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌కు 30 తులాలు కాదు కదా.. మూడు గ్రాములు కూడా ఇవ్వలేదని చెప్పారు. హరీష్ రావు చేసిన ఆరోపణలు పచ్చి అబద్ధాలని... ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఏనాడు అబద్ధం చెప్పలేదని అన్నారు. విపక్షాలు ఏం మాట్లాడుతారో చూద్దామని ఇన్ని రోజులు వేచి చూశామన్నారు.
చౌమల్లా ప్యాలెస్‌లో విందు ప్లేట్‌కు 1 లక్ష రూపాయల ఖర్చు అనేది అవాస్తవమన్నారు. ఒక్కో ప్లేట్‌కు 8,200 రూపాయలు మాత్రమే ఖర్చు అయిందని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.



# టంప్ ఫోన్‌తో మోడీ సరెండర్

బీజేపీ నేతలకు మాత్రం ఇండిపెండెన్స్ సమయం నుంచీ లొంగుబాటు- లేఖలు రాయడం అలవాటని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ లొంగిపోదని చెప్పారు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ లొంగిపోయే వ్యక్తులు కారని, సూపర్ పవర్‌లను ఎదిరించి పోరాటం చేశారని చెప్పుకొచ్చారు. కాగా, ఇండియా-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఎవరూ మధ్యవర్తిత్వం చేయలేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీ-వల వివరణ ఇచ్చింది. ఇరుదేశాల డీజీఎంఏలు నేరుగా చర్చించి కాల్పుల విరమణకు నిర్ణయించినట్టు- ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన మే 7 నుంచి.. కాల్పుల విరమణ జరిగిన మే 10 వరకూ కేవలం మిలటరీ పరిస్థితిపైనే భారత్, అమెరికా మధ్య సంభాషణలు జరిగాయే కానీ, సుంకాల అశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదన్నారు.

# 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్

ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

### పలు కీలక అంశలపై చర్చించే అవకాశం

హైదరాబాద్,జూన్ 3: తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# అధికారంలో లేకుంటే ఆవిర్భావంలో పాల్గొనరా

### బిజెపి-బిఆర్ఎస్ కుట్ర రాజకీయాలపై జవాబివ్వండి
### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్,జూన్3: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండగలా నిర్వహించినట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జూన్ 2న భారాస మాత్రమే ఈ వేడుకలను నిర్వహించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గుర్తుంటుందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ బయటికి రాలేదు. కనీసం అమరవీరులకు నివాళు లర్పించలేదు. కేటీఆర్ అమెరికాకు వెళ్లారు.. ఆయనా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనలేదు. అధికారం లేకపోతే ఈ వేడుకల్లో పాల్గొనరా,అధికారం ఇవ్వకుంటే ప్రజల్లోకి వచ్చేది లేదని భారాస నేతలు ఒక సంకేతం ఇచ్చారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసింది. గతంలో భారాస ప్రభుత్వం రుణమాఫీని సక్రమంగా ఎప్పుడూ పూర్తి చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని ఎమ్మెల్సీ కవిత లేఖలో పేర్కొందని ఆది శ్రీనివాస్ తెలిపారు. పొత్తు పెట్టుకోకుండా ఉండటానికి బీఆర్ఎస్ ఉండాలి కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కేడర్‌ను మభ్య పెట్టేందుకే మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి కాంగ్రెస్‌ని దొంగదెబ్బ తీయాలని చూస్తున్నారని ఆరోపించారు. కవిత చెప్పిన దెయ్యాలు ఎవరో హరీష్‌రావు సమాధానం చెప్పాలని అన్నారు. పార్టీ ఇంటర్నల్ విషయాలు బయటకి చెప్పిన కవితపై చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కూడా చేయరా అని ఆది శ్రీనివాస్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీ-వల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. రాజన్న ఆలయంలో కోడెల మృతిపై సమీక్ష చేశామని ఆది శ్రీనివాస్ తెలిపారు. వర్షాకాలం వ్యాధుల వల్ల కోడెలు చనిపోవడం బాధాకరమని తెలిపారు. కొందరు భక్తులు పాలు కూడా మరువని కోడెలను తీసుకువస్తున్నారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. పాత ఆలయం, పాత మండపాలు యధావిధిగా ఉంటాయని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జైషే టాప్ కమాండర్ మౌలానా ఇసార్ మృతి

### అనుమానాస్పద స్థితిలో మృతదేహం గుర్తింపు

ఇస్లామాబాద్,జూన 3: జైషే మహమ్మద్ టాప్ కమాండర్ మౌలానా అబ్దుల్ అజీజ్ ఇసార్ హతమయ్యాడు. పాకిస్థాన్‌లోని పంజాబ్ జిల్లాలో అనుమానాస్పద స్థితిలో అతను మరణించినట్టు- పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఇండియాలో పలు ఉగ్రదాడుల ప్రధాన సూత్రధారిగా ఇసార్ ఉన్నాడు. జైషే వర్గాల సమాచారం ప్రకారం, జూన్ 2న ఇసార్ మరణించాడని, అతని మృతదేహాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తించారని తెలుస్తోంది. గుండెపోటుతో ఆయన మరణించి ఉండచ్చని చెబుతున్నారు. అయితే నిర్దిష్టమైన కారణం ఏమిటనేది ఇంకా తెలియలేదు. పంజాబ్‌లోని బహవాల్‌పూర్‌లో ఉన్న జైషే ప్రధాన కార్యాలయం వద్ద అంత్యక్రియలు జరగనున్నాయి. ఇండియాలో పలు భారత్ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రదాడుల వ్యూహరచనలో ఇసార్ ప్రమేయం ఉంది. అతని మరణం వెనక అనుమానించదగిన కారణాలు ఉండొచ్చని పలువురు భద్రతా విశ్లేషకులు చెబుతున్నారు. జైషే అత్యున్నత వ్యూహకర్తలలో ఒకరైన ఇసార్ 2016 నగ్రోటా దాడితో సహా ఇండియాలో పలు ఉగ్ర కుట్రల వెనుక ఉన్నాడు. భారత వ్యతిరేక భావాలను రెచ్చగొట్టడమే లక్ష్యంగా ఆయన ప్రసంగాలు ఉంటాయని చెబుతారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్‌తో భారత్ జరిపిన దాడిలో బహవాల్‌పూర్ జైషే ప్రధాన కార్యాలయం కూడా ఉండటం విశేషం.

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యల పైన ఐసిడిఎస్ మంత్రి సీతక్క ని కలిసి వినతిపత్రం ఇచ్చిన సిఐటియు రాష్ట్ర కమిటీ.

**ములుగు / మే 3 / అక్షరం న్యూస్ - :**

అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పైన ఐసిడిఎస్ మంత్రి సీతక్క ని ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన జి ఓ 8 ని సవరించాలని, మినీ టీచర్స్ పెండింగ్ వేతనాలు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, ఇతర హామీలపైన మంత్రి తో చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మంత్రి సీతక్క స్పందిస్తూ జి ఓ 8 ని వెంటనే సవరిస్తామని, 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులందరికీ పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వర్తించే విధంగా ప్రత్యేకంగా సర్క్యులర్ ఇవ్వాలని కోరగా అదేవిధంగా సర్క్యులర్ ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. మినీ టీచర్స్ 11 నెలల పెరిగిన వేతనాలు ఏరియర్స్ చెల్లించడం కోసం ప్రయత్నం జరుగుతుందని అన్నారు. కారుణ్య నియామకాలు కూడా ఇచ్చే విధంగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు తప్పకుండా చెల్లిస్తామని, కాకపోతే ఆర్థిక పరిస్థితి బాలేదు కాబట్టి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కొంత ఓపికతో ఉండాలని, దసరా సందర్భంగా రెండవ దఫాలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరగా ఈ అంశాన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి రాష్ట్ర కోశాధికారి పి.మంగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమాకుమారి ములుగు జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు సరోజన జిల్లా అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ, ధనలక్ష్మి, రుక్మిణి సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న మహిళ



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 03(అక్షరం న్యూస్)**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామంలో 50 సంవత్సరాల మహిళ జీవితంపై విరక్తి చెంది ఎవరు లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్న విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై దీకొండ రమేష్ జరిగిన సంఘటనపై హోరతిస్తూ శవాన్ని బావిలో నుండి బయటకు తీసి పంచనామా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ఇచ్చిన సమాచారం మేరకు ఓదెల గ్రామానికి చెందిన మార్క కొమురక్క తండ్రి పేరు పోశాలు ఓదెల గ్రామంలో వివాహం జరిగి విడాకులు ఐ ఇంటివద్ద ఉంటూ రెండు సంవత్సరాల నుండి పక్షవాత0 వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఉదయం 10 11 మధ్యలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి సమీపంలో గల బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తమ్ముడైన మార్క సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు

# ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం

## ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి

**బెల్లంపల్లి,జూన్ 03( అక్షరం న్యూస్)**

ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల సాకారం అయిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. నియోజకవర్గం లోని తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీలోనీ పెగడపల్లి గ్రామంలో మంగళవారం నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అందులో బాగానే సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారన్నారు. చిరకాలంగా నిలువ నీడలేని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో వారి కళ్ళల్లో ఆనందాన్ని కల్పించుదన్నారు.



రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూభారతి అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు రెవెన్యూ అధికారులు తరలి వచ్చారన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తీసుకొచ్చామని పేర్కొన్నారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకొని వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరి కృష్ణ, ఎమ్మార్వో జోష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ




**బెల్లంపల్లి,జూన్ 03( అక్షరం న్యూస్ )**

తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో మే31 వ తారీకు నుండి జూన్ 2 వ తారీఖు వరకు ఘట్కేసర్ లోని ఆర్యవైశ్య భవన్లో జరిగిన 34వ సబ్ జూనియర్ మరియు జూనియర్ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి 40 మంది టైక్వాండో క్రీడాకారులు వివిధ కేటగిరీలలో పాల్గొని పథకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అధ్యక్ష,కార్యదర్శులు బుచ్చి రామారావు,మాస్టర్ జిల్లపల్లి వెంకటస్వామి తెలిపారు. టైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్స్8, సిల్వర్ మెడల్స్ 14, బ్రాంజ్ మెడల్స్ 18, సాధించారని,వీరిలో 8 మంది ఈనెల ఉత్తరఖండ్ లో జరిగే జాతీయస్థాయి ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.

# కుట్రపూరితంగా కేసీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు...

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/ వైరా (అక్షరంన్యూస్ )

తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం బాధాకరమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్

పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. పదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసిఆర్‌కు నోటీసులు జారీ చేసిందని, ఈ కేసు నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మండిపడ్డారు. ఎవరెన్ని లీకులు ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని, పార్టీ పైన దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల బడే బాయ్ చోటే బాయ్‌లను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# ఒకటే భూమి ఒకటే ఆరోగ్యం అనే నినాదంతో అంతర్జాతీయ యోగా వేడుకలలో యోగ వాక్ ..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)**

అంతర్జాతీయ యోగా వేడుకలలో భాగంగా ఈరోజు పతంజలి యోగా ఆరోగ్య కేంద్రం యోగాసనం స్పోర్ట్స్ అసోసియేషన్ గొల్లపాడు ఛానల్ 365 డేస్ యోగ సెంటర్లో యోగవాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గురువులు బీవీకే శర్మగారు, ఆర్ వెంకన్న , నేషనల్ యోగ ఛాంపియన్స్ శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి ఉదయలక్ష్మి , గురువులు సాధకులు, మామిళ్లగూడెం ఖమ్మం యోగ ఇన్స్ట్రక్టర్ డి. సంధ్యారాణి పాల్గొన్నారు.

# నెత్తుటి యుద్ధం చేస్తున్న చిన్నారులకు ఊపిరి పోదాం...

**తల సేమియా బాధితులను ఆదుకోవడం**
**ప్రతి ఒక్కరి బాధ్యత...**
**శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**
**ఈనెల 6న మెగా రక్తదాన శిబిరం..**
**రక్తదాన శిబిరానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి....**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3( అక్షరంన్యూస్)

నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్న చిన్నారులకు సకాలంలో రక్తం అందించి ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఓ ప్రకటనలో తెలిపారు ఈ నెల 6న తన పుట్టినరోజు సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాన్ని ఖమ్మం వీడియెస్ కాలనీ

లోని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రక్తదాన శిబిరం 6న ఉదయం

10 గంటలకు ప్రారంభం కానున్నదాన్నారు.నేడు తల సేమియా వ్యాధితో అనేకమంది ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధికి చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా

తమ పిల్లలు తల సేమియా బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం అందించాల్సి ఉంటుందని అలా చేయకపోతే వారి ప్రాణాలకే ముప్పు




వాటిల్లుతుందన్నారు. కావున నా పుట్టినరోజున తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం అందించడం కంటే మహత్రకార్యం కంటే మరొకటి ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు.మేము నిర్వహించే రక్తదాన శిబిరంలో సుమారు 500 యూనిట్లు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. అందరూ విధిగా

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు.

శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6న జరిగే రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్03:**

మండలంలోని కంచనపల్లిలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో కందుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ను మాజీ సర్పంచ్ గవ్వాని విజయ నాగేశ్వర రావు ప్రారంభించారు. శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించడం విశేషం. శిబిరంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరం, ఆయాసం, ఆకలి లేకపోవడం, దురద, రక్తం తక్కువగా ఉన్న వారికి, చిన్న పిల్లలకు ఉచితంగా మందులను అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసేటట్లు హైదరాబాద్ ఆస్పత్రికి సిఫారసు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నానాజీ. ప్రభాకర్, గుండె జోసఫ్, పసుల ఏలియా. తిరుమల్ రెడ్డి, ప్యారపు రాములు, పాల్గొన్నారు



# నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్‌విజేతలను అభినందించిన...వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/ వైరా (అక్షరంన్యూస్)**

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాట టోర్నమెంట్ లో

ఏబిఎస్ కెఓ కరాటే అసోసియేషన్ వైరా

కరాటే మాస్టర్ రఘు ఆధ్వర్యంలో 1గోల్డ్ 3 సిల్వర్ 9 బ్రౌన్ మెడలు సాధించిన చిన్నారులను వైరా మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్

ముళ్ళపాటి. సీతారాములు అభినందించారు.

వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,

రఘు మాస్టర్ ఆధ్వర్యంలో బాలబాలికల ను హైదరాబాద్ తీసుకెళ్లి దగ్గరుండి ఆడించి మన వైరాకు మెడల్ సాధించినందుకు ఏబిఎస్ కెఓ కరాటే చిప్ గోపతి సైదులు మాస్టర్ రఘు ను ప్రత్యేకంగా అభినందించారు.గత 13 సంవత్సరాలుగా ఆ రఘు పిల్లలకు కరాటా నేర్పుతూ పిల్లల్ని ఉత్తేజపరుస్తూ పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని మంచి సంకల్పంతో రఘు ఉచిత కరాట క్లాసులు చెప్తా ఉన్నారు తను చెప్పిన క్లాసులు నేషనల్ వరకు వెళ్ళటం అందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది ఇదే కాదు మునుముందు మరెన్నో నేషనల్ టోర్నమెంట్లో పాల్గొవాలని వైరా కి మంచి పేరు తేవాలని రఘు ని ప్రత్యేకంగా కోరారు ఈ కార్యక్రమంలో మాస్టర్ రఘు తో పాటు మాస్టర్ గోపి మరియు చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



# చందానగర్ అండర్ పాస్ బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తారా.. లేదా?

## పాపిరెడ్డి కాలనీలో రాత్రిపూట 2-3 గంటల వరకు యువత మత్తులో వీరంగం..!

### బిఆర్ఎస్ నేత రవికుమార్ యాదవ్ డిమాండ్.





శేరిలింగంపల్లి జూన్ 3 అక్షరం క్రైమ్ ప్రతినిధి చందానగర్ పాపిరెడ్డి కాలాని అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్ లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో స్థానిక కార్పొరేటర్ పాపిరెడ్డి కాలనీ లోని మౌలిక వసతులపై శ్రద్ధ చూపడం లేదని విమర్శలు ఉన్న పట్టించుకోని వైనం..! ముఖ్యంగా చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి ముఖ్యంగా ఈ బ్రిడ్జి వాహనదారులకు పెద్ద సమస్యగా మారింది. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే సమస్య పరిష్కార దిశగా ప్రయత్నించేది పోయి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు..! చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు, ప్రత్యామ్నాయ దారి లేక కాలనీవాసులు అహగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోందన్నారు, గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు, రాజీవ్ గృహకల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

రాత్రిపూట యువత మద్యం, గంజాయి మత్తులో....

పాపిరెడ్డి కాలనీలో రాత్రి సమయాలలో మద్యం, గంజాయి, మత్తులో కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు, రాత్రిపూట యువత మద్యం, గంజాయి తాగి మత్తుతో కాలనీలోని ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉండడం, బైకులపై తిరగడం వలన ఇక్కడ నివాసం ఉంటున్న వారు భయభ్రాంతులకు గురవుతున్నారు అని రవి యాదవ్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రవి యాదవ్ సొంత ఖర్చులతో తక్షణమే చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, దీంతో ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఇలాంటి అనేక అంశాలపై కొంతమంది మహిళలు రవి కుమార్ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు, ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కనున్న "గోదావరి...

యుద్ధ ప్రాతిపదికన రాజీవ్ లింక్ కెనాల్ పనులు..
ఈనెల 10లోగా పూర్తిచేయాలని మంత్రి తుమ్మల"ఆదేశం...
2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక ..
సాగర్ నీటి కంటే ముందుగా గోదావరి జలాలు..
రైతు సంక్షేమానికి "మంత్రి తుమ్మల" కృషి..
నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు సన్నాహాలు..
రెండు పంటలకు నీరిచ్చేలా ప్రభుత్వ కృషి..
వైరా,సత్తుపల్లి,అశ్వరావుపేట,మధిర నియోజకవర్గాలకు సాగు, త్రాగునీరు..
మంత్రి తుమ్మల కల సాకారం దిశగా అడుగులు ..
లింక్ కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమే లక్ష్యంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూపుదిద్దుకుంది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ లో కీలకమైన రాజీవ్ లింక్ కెనాల్ పనులు 7.86 కిలోమీటర్ల కెనాల్ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. చివరగా ఒక కిలోమీటర్ కెనాల్ పనులు వారంలో పూర్తి చేయనున్నారు. అశ్వాపురం పంప్ హౌస్ నుంచి మిగిలిన రెండు పంప్ హౌస్ ల ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు రానున్నాయి. మొదటి పంప్ హౌస్ నుండి 2,3 పంప్ హౌస్ ల వరకు మెయిన్ కెనాల్ లో పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి మరియు లైనింగ్ పనులు పూర్తి చేసి, 3 పంప్ హౌస్ ల నుండి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా నీటిని అందించాలని మంత్రిగారు ఆదేశించారు. సీతారామ పంపుహౌస్‌లు 1, 2, 3 ద్వారా ఖమ్మం జిల్లాలో గోదావరి పరవళ్ళు తొక్కేలా మంత్రి తుమ్మల పనులకు శ్రీకారం చుట్టారు. సీతారామ ప్రాజెక్ట్ మంత్రి తుమ్మల కల... అది పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి పరవళ్ళ తో సస్యశ్యామలంగా మారుతుంది. లక్షలాది ఎకరాల భూములు పసిడి పచ్చల హారం ధరించనుంది. దీంతో మంత్రి తుమ్మల కల సాకారం కానుంది.

రాజీవ్ కెనాల్ ద్వారా... 3 నియోజకవర్గాలకు సాగునీరు...

రాజీవ్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను



ఖమ్మం జిల్లాలో పలు నియోజకవర్గాలకు సాగు నీరందించేలా పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. గోదావరి జలాల ద్వారా వైరా చెరువు నింపేలా చర్యలు చేపట్టారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలలోని ఎన్ఎస్పి ఆయకట్టుకు నీరును అందించేలా ప్రణాళికలు చేశారు. ఈ నెలలో వరి నార్లు పోసే సమయానికి నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

వేగంగా యాతాలకుంట టన్నెల్ పనులు...

యాతాలకుంట టన్నెల్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులను పూర్తి చేసి సత్తుపల్లి, అశ్వరావుపేట నియోజకవర్గాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీడు భూములు లేకుండా పచ్చని పైర్లతో తులతూగేలా మంత్రి తుమ్మల అహర్నిశలు శ్రమిస్తున్నారు.

రెండు నెలల ముందే నీటి విడుదల...రెండు పంటలకు అవకాశం....

ఖమ్మం జిల్లా రైతులకు సాగర్ జలాల
కంటే రెండు నెలల ముందే గోదావరి జలాలను తీసుకురావాలని దృఢ సంకల్పంతో
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం పనిచేస్తున్నారు. కాలువలపై అనునిత్యం తిరుగుతూ పనులు పర్యవేక్షిస్తున్నారు.
రాజీవ్ లింక్ కెనాల్ మొత్తం 8.86 మీటర్లు ఉండగా ఇప్పటికే 7.86 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశారు. మిగిలిన కిలోమీటర్ పనులు వారంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. రెండు లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతాంగం సుభిక్షంగా రెండు పంటలు వేసేలా అడుగులు వేస్తున్నారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కృషిని పనుల పురోగతి వెల్లడిస్తుంది. రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఒక పంటకు సరైన నీళ్లు రాని పరిస్థితి నుంచి రెండు పంటలకు నీరు అందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

కెనాల్ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల..

రాజీవ్ కెనాల్ ( ఏన్కూరు లింకు కాలువ) పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన ఈనెల 10వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యం లేకుండా పనులు శరవేగంగా జరగాలని, 10 తేదీ నాటికి గోదావరి జలాల విడుదలకు సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రణాళికలను పటిష్టంగా అమలు చేయాలని పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు శుభాకాంక్షలు తెలియజేసిన..ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఎంపీ రవిచంద్ర మంగళవారం ఉదయం ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.ఎంపీ రవిచంద్ర సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి హరీష్ రావు చేత కేక్ కట్ చేయించి ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆక్రమంగా పశువులను తరలిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జూన్ 03:

మండలంలోని భాంజీపేట వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్లోని గుర్తు తెలియని కబేలాకు మహేంద్ర బొలెరో క్యాంపర్ వాహనంలో నాలుగు పశువులను ఆక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. లింగాలఘణపురం మండలం వడ్డిచర్లకు చెందిన ఎండి.మసూక్, ఎండి. సాబీర్, కొంగరి రాములను భాంజీపేట వద్ద అదులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బత్తిని కట్టమల్లు, కానిస్టేబుల్ కుమారస్వామి. హెూంగార్డ్ భాస్కర్ పాల్గొన్నారు

## రఘునాథపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

జనగామ జిల్లా/ రఘునాద పల్లి/( అక్షరం న్యూస్ )జూన్0 3:

భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులు మం డలంలోని పతేషాపూర్, కాల్వలపల్లి రెవెన్యూ గ్రామాలలో మంగళవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో తహసీల్దార్ మోహిస్సిన్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ ఐ లు రవిందర్, శరత్, సర్వేయర్ నరేష్, మల్లేష్, శ్రీనివాస్, శారద, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలమ్మ, ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు పాల్గొన్న..రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన రుద్రాక్ష నరసింహ చారి ఇంటిలో ఉప్పలమ్మ, ఎల్లమ్మ తల్లి కొలుపులు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దివెల కృష్ణయ్య,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ , వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే స్కూల్ యూనిఫాంలు

జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 03:

ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు పాఠశాలల ప్రారంభానికి ముందే స్కూల్ యూనిఫాంలు రెడీ అయ్యాయని ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని 62 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1278 మంది బాలురు, 1409 మంది బాలికలకు సంబంధించిన స్కూల్ యూనిఫాంలను నవ భారతి మండల సమాఖ్య టైలరింగ్ హబ్ ద్వారా సకాలంలో కుట్టి మంగళవారం ఎంఇవో రఘునందన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రెడీమేడ్ డ్రెస్లకు ధీటుగా మండల సమాఖ్య టైలరింగ్ హబ్ ద్వారా విద్యార్థుల యూనిఫాంలను సకాలంలో కుట్టిన సమాఖ్య సభ్యులు అభినందనీయులని కొనియాడారు. దీంతో పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫాంలను అందజేయడం శుభాపరిణామమని. సకాలంలో య సూనిఫాంలను కుట్టి అందజేసిన మహిళ సంఘాలను అభినందించారు. కార్యక్రమంలో ఎపిఎం సారయ్య, సీసీలు రీనావతి, సంపత్, ఎల్లస్వామి, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, సరోజన, జంపయ్య, ఎస్ఎ శివారెడ్డి, అంబికా టైలరింగ్ హబ్ సభ్యులు భాగ్యలక్ష్మి మమత, వాణి, అంజమ్మ, రజని, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



## వైద్యాధికారి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో ఓకే భూమి - ఒకే ఆరోగ్యం అనే నినాదంతో తల్లాడ లో ర్యాలీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ గ్రామం నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పదవ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఆదేశాల మేరకు యోగా గురించి ర్యాలీ మంగళవారం నిర్వహించారు ఈ ర్యాలీ నందు
ఒకే భూమి - ఒకే ఆరోగ్యం అనే నినాదంతో యొక్క ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్యమే మహాభాగ్యం, యోగా ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోండి, మద్యపానం ధూమపానం మానండి, శాఖాహారం ఆరోగ్యానికి మంచిది, మొదలగు నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు మెరుగుపరచడం కోసం ప్రతి ఒక్కరు తమ దయనందన జీవితంలో యోగ, మెడిటేషన్ తప్పకుండా చేసినట్లయితే వారికి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్న మనోహర్, పల్లె దవాఖానా వైద్యులు విజయ్ చందర్, నీష్మ సి హెచ్ ఓ భాస్కర్, సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య,
భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి, యోగ ట్రైనర్ శ్రీదేవి, గౌతమి, రాజేశ్వరి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## చెడు వ్యసనాలు డ్రగ్స్ గంజాయి బెట్టింగు కు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

డ్రగ్స్,చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్ నుండి యువతను చైతన్య చేసేందుకు డివైఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన యువ చైతన్య సైకిల్ యాత్ర మరియు యాత్ర బృందానికి పీవైఎల్ జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వలనే యువత పక్కదారులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు చెడు వ్యసనాలకు డ్రగ్స్
గంజాయి బెట్టింగ్ బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారన్నారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో వామపక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు.



# రామగుండం పురపాలక సంఘంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపిన ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పేద ప్రజల సంక్షేమ%ీ%, నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు , సిబ్బంది పని చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మంగళవారం రామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు , సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %c% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నమున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం , నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాటు లేకుండా పటిష్టంగా పారిశుద్ధ్య సేవలు అందించాలని అన్నారు. నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుద్ధ్య సిబ్బంది , వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్ధత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాల%ీ% దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో , సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా , పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు . వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి , వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని అన్నారు. శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్ టి పి సి అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రామగుండం ఎం ఆర్ ఓ ను ఆదేశించారు . గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశ%ీ%చే క్రమంలో తరచూగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అవసరమైన చోట్ల గ్రామ రహదారి పై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులు , హెచ్ కె ఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటో నగర్ లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారి వెంబడి రోడ్డు కు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. మల్యాపూర్ శివారులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వీలుగా లోతట్టు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి చదును చేయాలని సింగరేణి అధికారులను కోరారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న ఎస్ టి పి నిర్మాణ పనులను వేగ%ీ% చేయాలని అన్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో శాంతి నగర్ ప్రాంతం ముంపుకు గురి కాకుండా నాలా నిర్మాణం చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఎం ఎల్ ఎ కు వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు , వివిధ విభాగాల అధికారులకు , సిబ్బందికి పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో ఎ సి పి లు ఎం. రమేష్, సి హెచ్ శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , ఎ సి పి శ్రీ హరి , రామగుండం తహశీల్దార్ ఈశ్వర ప్రసాద్ , ఎన్ టి పి సి అధికారులు మయా%ీ%క్ , బాల సుబ్రహ్మణ్యన్ , సూర్యనారాయణ , ప్రవీణ్ చౌదరి , సింగరేణి అధికారులు వసంత్ కుమార్ , సునీత , ధనుంజయ్ , సాంబశివ రావు , కుమార స్వామి , సత్యా రావు , ఎస్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , డి ఎఫ్ ఓ శివయ్య , ఎఫ్ ఆర్ ఓ ఎం . వి . నాయక్ , ఆర్ %c% బి అధికారులు జావీద్ , హెచ్ కె ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

## ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు

శేరిలింగంపల్లి జూన్ 3 అక్షరం ప్రతినిధి
శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖర్చులు భరించి ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోలులో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానం

**మిల్లర్ల సహకారంతో తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశాం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా ధాన్యం కొనుగోలు**

**ధాన్యం కొనుగోళ్ల విషయంలో హరీష్ రావు, కేటీఆర్, కవిత అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**వ్యవసాయం అంటే తెలియని బీజేపీ నాయకులు కూడా రైతుల విషయంపై మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉంది**

**పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్,
వరి ధాన్యం కొనుగోళ్లలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతుల పట్ల వివక్ష నిర్లక్ష్యం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధాన్యం కొనుగోలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ కూడా చెల్లిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్. కె గార్డెన్స్ లో కాంగ్రెస్ నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పత్రికా మరియు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...
పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు 329 కేంద్రలను ప్రారంభించగా ఇప్పటి వరకు 328 కేంద్రాలల్లో వడ్ల కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. మొత్తం 3,96,805.664 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయడం జరిగింది అందులో దొడ్డురకం వడ్లు 3,19,717.124 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేయగా సన్నరకం వడ్లు 77,088.540 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 58603 మంది రైతులకు అమ్మిన ధాన్యం విలువ ? 915.98 కోట్ల రూపాయలకు గాను ఇప్పటి వరకు రైతులకు ?855.02 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలల్లో కాంగ్రెస్ సర్కార్ జమ చేయడం జరిగిందని మొత్తానికి 93% చెల్లింపులు జరిగింది. దానితో పాటు జిల్లా వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ ?38.54 కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 178 వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా అన్ని కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసుకొని మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 2,16,982.660 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది అందులో దొడ్డురకం వడ్లు 1,54,654.960 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయగా సన్నరకం వడ్లు 62,327.700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 31,869 మంది రైతులు అమ్మకాలు జరిపిన విలువ ?501.66 కోట్ల రూపాయలు అయితే ఇప్పటి వరకు ?462.75 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలల్లో జమ చేయడం జరిగింది మొత్తంగా 92% చెల్లించడం గర్వకారణం అని అలాగే పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ ?31.16కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలల్లో జమ చేయడం జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 2022 –2023 సీజన్లో రైతులకు చెల్లించిన డబ్బులు ఇదే సమయానికి 24% మాత్రమే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలులో వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తూ 93 శాతం చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల ద్వారా కొనుగోలు పూర్తి చేశాం అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లా రైతుల ఖాతాలో వేగంగా డబ్బులు జమ చేసి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతులను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అన్నారు. రైతులను రాజు చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కొంత మంది బి.ఆర్.ఎస్, బీజేపీ పార్టీ నాయకులు వ్యవసాయం అంటే తెలియని వారు కూడా రైతుల విషయంపై మాట్లాడడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల ఇచ్చిన మాట ప్రకారం అకాల వర్షాలతో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేశాం అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో నాతో పాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు ఎప్పటికి అప్పుడు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లా ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చేసరికి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు తడిసిన %c% రంగు మారిన కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేపించడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కమిషనర్ చౌహాన్ గారితో మాట్లాడించి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో పంటలు ఆలస్యంగా పండటం జరుగుతుంది కావున సన్నధాన్యానికి బాయిల్డ్ ఇవ్వాలని కోరి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో మాట్లాడి సన్నధాన్యాన్ని బాయిల్డ్ చేయాలని ఒప్పించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారిపై మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారిపై మా పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్లు నమ్మకంతో ఉన్నారు కాబట్టే సన్నధాన్యానికి బాయిల్డ్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు...ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ళ సుమన్ రెడ్డి, చింతపండు సంపత్, రాంచంద్రారెడ్డి, కుర్రమల్ల రెడ్డి,నూగిల్ల మల్లన్న, భూతగడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ధనాయక్ దామోదర్ రావు, అరె సంతోష్, సమా రాజేశ్వర్ రెడ్డి చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్,బొంకురి అవినాష్, బొద్దుపల్లి శ్రీనివాస్, జడల సురేందర్,జగదీష్, అస్లాం, తూముల సుభాష్, తిరుపతి రావు,నాంసాని శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, రెడ్డి రజినీకాంత్, కర్ణాకర్ మరియు డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..



# నాణ్యమైన విత్తనాలు నాటి లాభసాటి పంటలు తీయండి.. ఎమ్మెల్యే మక్కాన్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
నాణ్యమైన విత్తనం నాటడం లాభసాటి సాగుకు సోపానం అని రామగుండం ఎమ్మెల్యే రామగుండం మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం " రైతులకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" కార్యక్రమం ద్వారా వరి, పెసర విత్తనాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ విత్తనాలను వ్యవసాయ పరిశోధన కేంద్రం కూనారం ద్వారా వెలువడిన నూతన రకాలను రైతులకు అందుబాటులో తీసుకురావడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ఇద్దరి రైతులకు వరి 10 కేజీల చొప్పున మరియు పెసర మూడు కేజీల చొప్పున రైతులకు కి ఇవ్వడం జరిగింది. పంపిణీ చేసిన నాణ్యమైన విత్తనం ను రైతులు సాగు చేసి తదుపరి పంటల ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు అందించేలా ఒక సదుద్దేశంతో పంపిణీ చేశామని చెప్పారు. ఈ రకమైన విత్తన ఉత్పత్తి ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రామగుండం కె .ప్రకాష్ , మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి బి .ప్రమోద్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి అంతర్గం కె . సతీష్ మరియు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి డాక్టర్ రజనీకాంత్ మరియు రామగుండం వ్యవసాయ విస్తరణ అధికారి కే.శ్రీకాంత్ మరియు రైతులు మద్ది చంద్రయ్య, ఈ మల్లేష్, పైడి రాజు, జి.లక్ష్మయ్య , జువ్వాడి విజయ్, ఎం రామిరెడ్డి, డి కిషన్ నాయక్ ,గన్నె కొమురయ్య, ఎస్ సాంబయ్య, ఏ శ్రీనివాస్ రెడ్డి, జే సంపత్, టి రమేష్,లింగయ్య, కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.

**పీఏసీ ఛైర్మన్ గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



శేరిలింగంపల్లి జూన్ 3 అక్షరం ప్రతినిధి
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్, డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామ గ్రామాన ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి, రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్, సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, తిరుపతి, శేఖర్, సుమన్, ప్రసాద్, రాజు, శ్రీను, గోవింద్, యాదయ్య , గోవర్ధన్ సీనియర్ నాయకులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




**పెద్దపల్లి రూరల్ జూన్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్పూర్, విలేజుఅంతర్గాం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరు కావటంజరిగింది. ఈ సందర్భంగామక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మా ట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారత్ చట్టం ,రైతుల చుట్టం ,భూమి హక్కులు భద్రం ,భూసమస్యల సత్వర పరిష్కరం, రైతులమేలుకోసం ప్రజాపలనలో చారిత్రక మార్పు అనేనినాదం తో ప్రవేశపెట్టిన ఈ భూ భారతి రెవెన్యూ సదస్సు ను ప్రతి ఒక్కర్ వినియోగించుకోవాలని, ప్రజలకు భూసంబంధిత సేవలు సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉన్నట్టు, గ్రామస్థాయిలో భూ సమస్యలు, పట్టాదారుల పాస్ బుక్స్ , నక్షల ప్రకటనలు, హక్కుల గుర్తింపు వంటి అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. భూ నమోదు ప్రక్రియలను వేగవంతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, అధికారుల సమక్షంలో తక్షణ పరిష్కారానికి దోహదపడే ఒక మౌలిక వేదికగా భూ భారతి రెవెన్యూ సదస్సు నిలిచిందని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్,అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్,డిప్యూటీ తహశీల్దార్ ఏం. తిరుపతి,గిర్దావార్లు శ్రీమాన్,రమేష్ ,రెవెన్యూ సిబ్బంది,పంచయతి కార్యదర్శులు ,గ్రామంలోని ప్రజాప్రతినిదులు,రైతులు ,ప్రజలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం పాల్గొన్నారు.

# బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ జూన్ 3 అక్షరం న్యూస్**



బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా జంగా చక్రధర్ రెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ సమతుల్యత కోసం పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈనెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు

## సంజీవరెడ్డి 70 ఏళ్ల కృషిని కార్మిక లోకం ఎన్నడు మర్చిపోదు...

## ఐఎన్టీయూసీలు చీల్చాలని చూస్తే కార్మిక లోక సహించదు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రపంచ కార్మిక నాయకుడు ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి నాయకత్వంలోనే ఐఎన్టియుసి కొనసాగుతుందని కొందరు రకరకాల పేర్లతో ఐఎన్టియుసి పేరుతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని వారికి ఎలాంటి గుర్తింపు లేదని ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా అన్నారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఐఎన్టీయూసీ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలోని కార్మిక ఉద్యమానికి డా. సంజీవరెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. డా. సంజీవరెడ్డి గత 70 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తూ, ఐ ఎన్ టి యు సి జెండాను అంతర్జాతీయ స్థాయిలో ఎగురవేసిన నాయకుడని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో దేశంలోని బొగ్గుగనులు, ఉక్కు, విద్యుత్, రైల్వే, ఆయిల్, హైడ్రో, తదితర రంగాలలో ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా పనిచేస్తున్నాయని తెలిపారు. కొంతమంది వ్యక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే కార్మిక సంఘాలలోకి వచ్చి, ఐ ఎన్ టి యు సి పేరును వాడుకుంటూ తమ స్వార్థం కోసం వ్యవహరిస్తుండటం దురదృష్టకరమని, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిజమైన కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న అసలైన నేతల సేవలను తక్కువ చేసి, పేరు కోసం మక్కువ చూపే వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఐ ఎన్ టి యు సి ఎం ఎఫ్ అంటూ కొంతమంది సొంత లాభం కోసం యూనియన్లు తమదే అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని వారికి ఇలాంటి గుర్తింపు లేదని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై ఉక్కు పాదం మోపుతూ కార్మిక వర్గానికి అనేక హక్కులు కాలరాచీ అన్యాయం చేస్తుంటే కలిసి పనిచేయాల్సి పోయి వేరు కుంపట్లు పెట్టుకుంటూ పోవడం కార్మిక వర్గం సహించదని అన్నారు. ఈ సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు కూడా తీసుకున్నారు: 1. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా కుదింపు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ చట్టాలను మునుపటిలా కొనసాగించాలన్న డిమాండుతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. సమావేశంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ ఆర్ డ చంద్రశేఖర్ భాస్కర్ రెడ్డి అజీమ్ షరీఫ్ ఉమా నాగేంద్ర మని నాగన్న గౌడ్ 33 జిల్లాల ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీశ్ రావు పుట్టినరోజు వేడుకలు.



**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 03(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి హరీశ్ రావుకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకుల రజిత వెంకన్న,మాజీ చైర్ పర్సన్, ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, ఎండి అన్వర్ పట్టణ అధ్యక్షుడు, ఎడబోయిన తిరుపతిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వాలా సుప్రజా,కొంకట నళినీ దేవి, బొజ్జ హరీష్ ఆకుల వెంకన్న మాజీ ఎంపీపీ, డాక్టర్ రవి, లక్ష్మణ్ నాయక్, వాలా నవీన్ రావు, యండి ఆయూబ్, బొజు రవిందర్, గందె చిరంజీవి కాపర్తి సాగర్, బత్తుల జగ్జీవన్, గద్దెల రమేష్, శ్రీనివాస్, భూపతి రెడ్డి, గడ్డం సదానందం నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని మెడికల్ కాలేజీలో నూతన జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని పట్టణంలోని సింగరేణి మెడికల్ కాలేజీలో నూతనంగా 15 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్నాసియాన్ని (జిమ్) ను రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విద్యార్థుల తో కాసేపు ముచ్చటించారు. వారి విద్యా, వసతి, ఆరోగ్య సంబంధిత సమస్యలను వివరంగా తెలుసుకు న్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలు గా మద్దతు ఇవ్వనుందని, కళాశాలలో మరింత ఆధునిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుం టామని ఆయన భరోసా ఇచ్చారు. "విద్యార్థులు మంచి ఫిజికల్ మరియు మెంటల్ హెల్త్ కోసం అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి. మీరు బాగా చదివి ఉన్నతస్థాయిలో ఎదగాలి. ఇదే మా ఆశ యము. విద్యారంగ అభివృద్దే మన భవిష్యత్ శక్తికి ఆధారం" అని తెలిపారు. కాలేజీలో విద్యార్థుల కోసం ఇలా ంటి వసతుల అందుబాటులోకి రావడం ఆనందదాయకం అని పేర్కొంటూ, విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రంగాలలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులున్నారు.

# జిల్లాలో పెద్దపల్లి డీఈఓ మాధవి అంతులేని అవినీతి

**వెంటనే సమగ్ర విచారణ జరపాలి**
**విద్యార్థి యువజన సంఘాల నాయకుల డిమాండ్**
**కలెక్టరేట్ ఎదురుగా ధర్నా, నిరసన**
**సమగ్ర శిక్షణ కార్యక్రమాలకు లక్షల రూపాయలు అవినీతి**
**టీచర్ ట్రైనింగ్ క్యాంప్ ల నిర్వహణ నిధుల్లో రూ. 35 లక్షల కుంభకోణం..**
**ప్రైవేటు పాఠశాలలో డీఇవో భాగస్వామ్యంతో పాటు అన్ని స్కూళ్లలో అక్రమ వసూళ్లు..**
**కంప్యూటర్స్ ఫర్నిచర్, స్టేషనరీ కొనుగోళ్ళలో డీఇవో అక్రమాలు..**
**ప్రభుత్వ ఉపాధ్యాయులతో కుమ్మక్కై అక్రమ హెచ్ఆర్ఏ లలో భాగస్వామ్యంతో పాటు**
**అక్రమ ఫైనాన్స్, చిట్టీల దందాల నిర్వహణ..**
**జిల్లా కలెక్టరేట్ ఎదుట అవినీతి డీఇవో ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థి, యువజన సంఘాల బహిరంగ ఆందోళన..**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్**

జిల్లా విద్యాధికారి శ్రీమతి మాధవి అడ్డు అదుపు లేకుండా అంతులేని అవినీతి, అక్రమాలకు పాల్పడుతుందని, ఆమెఅధికార దుర్వినియోగంపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థి యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. గంటకు పైగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి, విద్యాధికారిని సస్పెండ్ చేయాలంటూ నినదిస్తూ ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... డీఈఓ మాధవి అవినీతి, అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం వల్ల ప్రజా ఉద్యమం ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడిందని, టీచర్ ట్రైనింగ్ క్యాంపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ భారీ అవకతవకలు జరిగాయని, ఇందులో డీఈఓ మాధవి కీలకపాత్ర వహించిందన్నారు. సమగ్ర శిక్ష నిధుల వినియోగంలో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ఉన్న డీఈఓ మాధవి భారీగా అవకతవకలకు పాల్పడి చట్టవిరుద్ధంగా దోపిడీకి తెగబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్యూటర్స్ కొనుగోళ్లలో ఇతర ప్రభుత్వ నిధుల వినియోగాల్లో ఆర్థిక అక్రమాలపై సంబంధిత అధికారులు సంవత్సరం క్రితమే డీఈఓ కు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని దీన్ని తొక్కి పెట్టారని ఆ నివేదికపై చర్యలెందుకు చేపట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఇన్స్పైర్ అవార్డుల నిర్వహణకు ప్రభుత్వం నుండి మంజూరైన లక్షలాది రూపాయల నిధులను డీఈఓ మాధవి ప్రైవేట్ స్కూళ్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ నిధులను జేబులో వేసుకుందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా లక్ష్ అనే ప్రైవేటు పాఠశాల ప్రారంభించినా చర్యలు తీసుకోకపోవడం వెనుక లావాదేవీలు జరిగాయని అనుమానించాల్సి వేస్తోందని, ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన కీలక బాధ్యత ఉన్న ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. డీఈఓ కార్యాలయంలో ఉన్న ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని వసూళ్ళకోసం తన ఏజెంట్‌గా నియమించి, అన్ని లావాదేవీలను అతని ద్వారా నిర్వహిస్తున్నారని, అతని ఆన్‌లైన్ లావాదేవీలను పరిశీలిస్తే అసలు అవినీతి బయటపడుతుందని స్పష్టం చేశారు.

జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోయినా హెచ్ఆర్ఏ కోసం వికారమైన పద్ధతుల్లో క్లెయిమ్ చేస్తూ వస్తున్నారని, దీనికి డీఈఓ మాధవి సహకరిస్తోందని వీటిలో కూడా ఆమె వాటా వసూళ్లకు పాల్పడుతోందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు అక్రమంగా ఫైనాన్స్ దందాలు చిట్టీలు నడుపుతున్నారని, దీనికోసం కమాన్ దగ్గరలోని ఒక మెడికల్ షాపులో ఫైనాన్స్ వసూళ్ళకోసం ప్రత్యేక పుస్తకం ఏర్పాటు చేశారని, ప్రతిరోజూ సాయంత్రం ఇందులోనుండి ఆమె వాటా వసూలు చేసుకుంటుందని, ఈ విషయమై విచారణ జరిపితే డీఈఓ పాత్ర బయటపడుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకే జిల్లాలో మూడు సంవత్సరాలకే బదిలీ అనివార్యం. అయినా, డీఈఓ మాధవి గత ఐదు సంవత్సరాలుగా పెద్దపల్లిలో కొనసాగుతుండటం అనేక అనుమానాలకు తావిస్తోందని, ఆమె ఎడిగా ఇతర జిల్లాకు చెందినవారైనా, పెద్దపల్లిలో ఎలా కొనసాగుతున్నారు? దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సమాధానం ఇవ్వాలని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా డీఈఓ మాధవిని తక్షణం సస్పెండ్ చేసి, ఆమె అవినీతి కార్యకలాపాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివైఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సిలివేరు మధు, గూడెపు జనార్ధన్ రెడ్డి, రాజాం మహంత క్రిష్ణ, రామగిరి మహేందర్, జంగా కిరణ్ రెడ్డి, పంజాల రవీందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కొమ్మ ఐలయ్య, పెద్దొల్లా ఐలయ్య, దాడి రవీందర్, ఆలుబోజు రాజేందర్, దొడ్ల రాజయ్య, తీగల అశోక్ గౌడ్, మేరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్, ఎల్లేష్ గౌడ్, అనిల్, గంగిపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను విజయవంతం చేయండి..



కరపత్రలు ఆవిష్కరణ..ఖమ్మం ఐ ఎం ఏ హాల్లో 8-6-2025 ఆదివారం ఉ" 11 గం"లకు ఛలో ఖమ్మం గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను నిర్వహిస్తున్నామని కావున గిరిజన సహెూదరులు , సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణాలో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలని , గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి , పోడు భూములకు పట్టాలు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలని , ప్రభుత్వం జారీ చేసిన ట్రైబర్ వెల్ఫేర్ జి.ఓ.ఎంఎస్ %చీశీ%.18 , తేది: 16-7-2024 ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% రిజర్వేషన్లు అమలు చేయాలని , మైదాన ప్రాంతంలో ఎస్ టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టి.డి.ఏ. ఏర్పాటు చేయాలని , నూతనంగా ఏర్పాటైన ఎస్ టి గ్రామ పంచాయితీలను రెవెన్యూ పంచాయితీలుగా గుర్తించాలని , ఎస్ టి ల గ్రామ పంచాయితీల అభివద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్లు కేటాయించాలని , ఎస్ టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలని , ఎస్ టి లకోసం కేటాయించబడి పెండింగ్లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు కేటాయించాలని , నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాల భర్తీ చేయాలని, నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని , పై డిమాండ్ల సాధనకు గిరిజన ప్రజలు , మేధావులు , విద్యార్థులు , ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ , రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్ , ఖమ్మం జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు దశరథ్ నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ఉపాధ్యక్షులు భానోత్ జంపా నాయక్ , జిల్లా కార్యదర్శి నందు నాయక్ , గణేష్ నాయక్ , మదన్ నాయక్ , సక్కుబాయి , లక్ష్మణ్ నాయక్ , సుశీల బాయి , సోనీ బాయి , భారతి భాయి తదితరులు పాల్గొన్నారు .

## చందపల్లిలో ఆరోగ్య శిబిరాన్ని ప్రాంభించిన డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి



**పెద్దపల్లి టౌన్ జూన్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలో నీ  చందపల్లి బస్తీ దవాఖానా యందు సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరాలు రోజుకు ఒక గ్రామము లేదా అర్బన్ వార్డు యందు 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజు జరిగిన  సమగ్ర ఆరోగ్య శిబిరంలో  83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరికి  వివిద ఆరోగ్య పరీక్షలు అనగా డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాధి నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి (ఎన్.టి.ఇ.పి.), డా. శ్రవణ్ కుమార్, ఆరోగ్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు, డా. స్వరూప కిరణ్, స్థానిక వైద్యాధికారి, శంకర్ ఐ సి టి సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది, ఎన్జీవోస్ పాల్గోన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా

# భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి**

**ఇండస్ట్రియల్ పార్క్ కోసం 70 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టాలి**

**అభివృద్ధి పనుల కోసం అనువైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్**

మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్-బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తిరిగి సీఎం కావాలి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ జూన్ 02 అక్షరం న్యూస్**

ఎన్నో ఎండ్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్షను నేరవెర్చి పదేండ్లు సుపరి పాలన అందించి దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపిన తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తిరిగి ముఖ్య మంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు బలంగా కొరుకుంటున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలంలో ప్రజల బతుకులను ఆగమాగం చేసిందని విమర్శించారు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రి ముందు బీఆర్ఎస్ పార్టీ జెండాను గులాబీ ఎరగవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో చావు నోట్లో తలకాయ పెట్టి అమర నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ అని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుతో ప్రజా సంక్షేమం అభివృద్ధిలో రాష్ట్రం వెనకబడిందని పేర్కొన్నారు రాష్ట్ర బాగుపడాలంటే తిరిగి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రం ఏర్పడి 11 వసంతాలు పూర్తి అయిన నేపథ్యంలో ప్రజలందురూ పండుగ వాతవరణంలో అవతరణ దినోత్సవ వేడుకలను సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు కార్యక్రమంలో నాయకలు ఉప్పు రాజ్‌కుమార్ పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, లైసెట్టి భిక్షపతి, వైద శ్రీనివాస్, చంద్రమౌళి, బొడ్డుపల్లి రమేష్, అజీజ్, రవీందర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-03 అక్షరం న్యూస్**

పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,లి ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమంతా కలిసి కృషి చేయాలని, సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ స్టీల్ టిఫిన్ బాక్స్, స్టీల్ బాటిల్, క్లాత్ బ్యాగ్ వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకం పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మురుగునీటి శుద్ధి 100% రిగేలా అమృత్ పథకం కింద పలుచోట్ల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నిర్మాణాల కూల్చి వేతల వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేసినట్లయితే మనకు అవసరమైన కొత్త పరికరాలను తయారు చేయవచ్చని, ఈ వ్యర్థాల నిర్వహణ కోసం స్థానిక మున్సిపల్ అధికారులను లేదా 18001201159 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని, పారిశ్రామక వ్యర్థాలను నదుల్లోకి చెరువులోకి వదలకుండా నదులను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క పౌరునికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఉండాలని, మనందరి సమిష్టి కృషి ఫలితం గానే మెరుగైన పర్యావరణం మన భవిష్యత్తు తరాలకు అందించడానికి సాధ్యం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుక జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థిని.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూన్ 3, అక్షరం న్యూస్.**

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన జి.రమాదేవిని సుల్తానాబాద్ ఎం.ఈ.ఓ. రాజయ్య, ఏ.ఏ.పీ.సీ. చైర్మన్ కళ్యాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ సంస్థలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ప్రణయ్, పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ గట్టయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐతరాజు పల్లిలో బడి బాట కార్యక్రమం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూన్ 3, అక్షరం న్యూస్.**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నాలుగో రోజు లో భాగంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లి గ్రామములో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య  మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని నాణ్యమైన విద్యను పొందాలని గ్రామస్తులకు సూచించారు.ప్రధానోపాధ్యాయులు పూసాల రజని తన కుమార్తెను తాను పనిచేస్తున్న ఇదే పాఠశాలలో 5వ తరగతిలో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని తమ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను పరీక్షించి సంతృప్తి చెందిన తర్వాతనే పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం మాజీ ఎం. పి.టి. సి. భూమేష్ మాట్లాడుతూ అనుభవజ్ఞులు, అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులు గల మన పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కోరారు.వై .కే ఫౌండేషన్ తరపున సాయి మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించుటకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ మాట్లాడుతూ తమ పిల్లల చదువు పై తాము సంతృపి గా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ .జి. టి యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల కిషన్, తుల సుధాకర్ రావు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊకంటి విజేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బారాజు రమణరెడ్డి, గోనె సత్యం లు ఉపాధ్యాయులు రవీందర్, ఆంజనేయులు, పరశురాం, శ్రీలత, జయ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ



**పెద్దపల్లి రూరల్ జూన్ 3 అక్షరం న్యూస్,బీ**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదికలో గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ శ్రీధర్ సిద్ది చేతుల మీదుగా రైతులకు 10 కిలోల బరువు కలిగినటువంటి 46 వరి విత్తన సంచులను మరియు 23 పెసర్ల విత్తన సంచులను రైతులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అలివేణి తో పాటు వ్యవసాయ విస్తీర్ణాధికారులు మరియు రైతులు పాల్గొన్నారు

## అనుమతులులేని పాఠశాలకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

**-విద్యార్థుల జీవితాలతో లక్ష్య యాజమాన్యం చెలగాటం..**

**-చర్యలు తీసుకోవాలని ఏబివిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ డిమాండ్**



**పెద్దపల్లి టౌన్ జూన్ 03 అక్షరం న్యూస్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించిన లక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి మరియు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించండం ప్రస్తుతం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశమైంది ఎమ్మెల్యే అనాలోచిత చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు అలగే కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్దపల్లి పట్టణం సురభికాలనీలో లక్ష్య ఇంటర్నేషనల్ మరియు ఐడియల్ అను రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారు అన్నారు కార్పొరేట్ పాఠశాలలను నిబంధనలు విరుద్ధంగా ప్రోత్సహిస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులను విద్యకి దూరం చేయడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు అనుమతులు పొందని పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే విద్యార్థుల భవిశ్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇదే విషయమై డిఈఓ దృష్టికి తీసుకెళ్ళగా తమనుండి ఆ పాఠశాలకు ఎనాంటి అనుమతులు మజూరు చేయలేదని పేర్కొన్నట్లు అజయ్ స్పష్టం చేశారు ఇప్పటికైనా ఎమ్మెల్యే విజయరమణారావు స్పందించి అనుమతులు లేని కారణంగా ప్రారంభించినదుకు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అజయ్ హెచ్చరించారు ఈకార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ అజయ్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నాయకులు అరవింద్,సాయి తేజ, సందీప్ పాల్గొన్నారు

# పచ్చిరొట్ట పంటలను సాగు- భూసారం పెంపు

**:-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆదిరెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్**

ఇప్పటివరకు వేసవి తాపంతో ఉన్న భూమిలో వర్షపు నీరు ఇంకిపోవడంతో భూమి చల్లబడింది. ఈ సమయంలోనే జీలుగ విత్తనాలు సాగుచేసి, తరువాత భూమిలో కలియ దున్నడం వలన భూసారం పెరగడంతో పాటు పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలియజేసినారు. వ్యవసాయంలో నిలకడగా రాణించాలన్న, ఆశించిన దిగుబడులు సాధించాలన్న ప్రతి రైతు భూసారం కాపాడుకోవడం పై శ్రద్ధ వహించాలి .పంట ఆరోగ్యంగా ఎదగాలన్న, దిగుబడి ఎక్కువగా రావాలన్నా భూసారం చాలా ముఖ్యమైనది .ప్రస్తుతం రైతులు రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడుతూ పచ్చి రొట్టె ఎరువు పంటలైన జీలుగ ,జనుము, పిల్లి పెసర ను విస్మరిస్తున్నారు. చేనుకు చేవ-రైతుకు అధిక లాభాలను ఇచ్చే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము, సాగును ప్రోత్సహించి, రసాయనిక ఎరువులను తగ్గించడంతోపాటు నేల ఆరోగ్యం కాపాడుకోవడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పచ్చి రొట్ట పంటలను ప్రోత్సహిస్తుంది. 25 నుండి 30 రోజుల్లో పంట చేతికి: -ఏక వార్షిక మొక్కల్లో ప్రధాన స్థానం జీలుగదే. విత్తనాలు భూమిలో చల్లిన రోజు నుండి 25 లేదా 30 రోజులలో నే పంట ఏపుగా పెరుగుతుంది. ఎకరానికి 10 నుండి 12 కిలోల విత్తనాలు సరిపోతాయి. దుక్కిలో 20 నుండి 30 కిలోల యూరియా వేసి ఆపై విత్తనాలను చల్లుకోవాలి. మొక్కలు బాగా పెరిగేందుకు క్రమ పద్ధతిలో నీటి తడులు ఇవ్వాలి. 25 నుండి 30 రోజులకు మొక్క ఏపుగా పెరుగుతుంది, పూత దశకు చేరుకుంటుంది. ఆ సమయంలో మొక్కలను మొదల వద్ద కత్తిరించాలి లేదా రోటవేటర్ సహాయంతో కలియదున్నాలి. దున్నిన తర్వాత 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ దుక్కిలో వెయ్యాలి .సూపర్ ఫాస్పేట్ వలన మొక్కల అవశేషాలు బాగా కుళ్ళి పచ్చిరొట్ట ఎరువు లు తయారవుతాయి, కుళ్లే దశలోనీటిని సక్రమంగా అందివ్వాలి.జీలుగ విత్తనాలు అందుబాటులో ఉంచాము. జిల్లాలో రైతులకు అవసరమైన జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచాం. వర్షాలు ఎక్కువ పడుతుండడంతో రైతులు జీలుగ విత్తనాలు అడుగుతున్నారు, రైతులకు సమీపంలో ఉన్న పి.ఎ.సి.ఎస్, ఆగ్రో రైతు సేవ



కేంద్రాలకు జీలుగా విత్తనాలు సబ్సిడీపై సరఫరా చేశాం నాట్లు వేసే వరకు జీలుగా పైరు పెరుగుతుంది పొలంలో కలియదున్నితే పచ్చి రొట్ట ఎరువుగా మారి పంటకు మేలు చేస్తుంది. 50 శాతం రాయితీపై లభించే 30 కిలోల జీలుగ బస్తాకు రూపాయలు 2317 నిర్ణయించినట్లు తెలిపారు.

జీలుగ పంట ప్రయోజనాలు:-

ప్రధాన పంటకు ముందస్తుగా నేలను తయారు చేస్తుంది.

మొక్కలకు రెండు శాతం నత్రజని, భాస్వరం అదనంగా అందిస్తాయి.

జింక్, మ్యాంగనీస్, ఇనుము, కాల్షియం వంటి సూక్ష్మధాతువులను పంటకు చేకూరుస్తాయి.

నేలలో కరగని మూలకాలను పంటకు అనుకూలంగా మారుస్తాయి.

నీటి నిల్వ సామర్థ్యం పెంచుతాయి.

నేల సహజ మిత్రులైన వానపాముల ఉత్పత్తికి దోహదం చేస్తాయి.

లెగ్యూమ్ జాతికి చెందిన మొక్క కావడంతో వేర్లలో నత్రజని స్థిరీకరణ అధికంగా ఉంటుంది.

తుంగ, గరిక వంటి కలుపు మొక్కలను అదుపుకుంటుంది.

చౌడు భూముల పునరుద్ధరణకు తోడ్పడుతాయి.

మే జూన్ మాసాలలో విత్తి జూలై మాసంలో పొలంలో కలియదున్నాలి.

నేల భౌతిక స్థితి మెరుగుపరచి, భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం

పెరుగుతుంది.ఒకటన్ను జీలుగ సాగువలన పోషకాల పరిమాణం నత్రజని 6.2 కిలోలు, భాస్వరం 1.5 కిలోలు మరియు పొటాష్ 4.6 కిలోలు లభ్యమవుతాయి.

# దోమ కాటుకి గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

## కార్పొరేటర్ హమీద్ పటేల్

**కొండాపూర్ డివిజన్ జూన్ 3 అక్షరం ప్రతినిధి**

కొండాపూర్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో వన్ డే-వన్ వార్డు ఎంటోమాలజీ కార్యక్రమాన్ని కొండాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం నుండి స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తో కలిసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంజయ్య నగర్ కాలనీ వీధుల్లో స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలసి దోమలు నివారణ, వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, ఆవశ్యకత వంటి విషయాలపై ప్రజలలో అవగాహనా కల్పిస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్ కాలనీ లో పలు వీధులలో ఉన్న చెత్తను సిబ్బందితో తొలగించడం జరిగింది. ప్రతి ఇల్లు తిరుగుతూ అశుభ్రతగా ఉన్న ఇండ్లలో ఉన్న వారికి వారి పరిసరాల పై అవగాహనా కల్పిస్తూ, శుభ్రతను పాటించాలని, దోమలు నివారణ కోసం చెయ్యాలసిన చర్యలు గుర్చి కార్పొరేటర్ హమీద్ పటేల్ వివరించారు. దోమల నివారణ కోసం, ముందుగా దోమలు పెరుగుదలకు సహాయపడే ఇండ్ల పరిసరాలలో నిలిచిన నీటిని తొలగించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. దోమలు నివారణ కోసం కీటక విక్రర్షకాలు వాడలని చేతులకు, కాళ్లకు పొడవాటి రక్షణ దుస్తులు ధరించున్నారు. ముఖ్యంగా దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. దోమలు నిలిచిన నీటిలో గుడ్లు పెడతాయి, కాబట్టి ఆ యొక్క ఆ నీటిని




తొలగించాలన్నారు. సిట్రోనెల్లా, లావెండర్ తులసి వంటి దోమల నివారణ మొక్కలను ఇంటి చుట్టూ స్థలం ఉంటే నాటుకోవటం లేదు అంటే కుండీలలో ఆ యొక్క మొక్కలను పెంచుకోవటం చెయ్యాలని ప్రజలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. నీటి కుండీలు, టబ్బులు, డ్రైల్లో ఇతర కంటైనర్లలో ఉన్న నీటిని ఖాళీ చెయ్యాలని అన్నారు. ఇండ్ల గార్డెన్ పాండ్‌లలో దోమల లార్వాలను తినే చిన్న చిన్న చేపలను పెంచాలని అన్నారు. ఇండ్లలోని నీళ్ల తొట్టెలు, బకెట్లలో ఉన్న నీటిని మూతతో కప్పి ఉంచాలని సూచించారు. ఈ వన్ డే- వన్ వార్డు ఎంటోమాలజీ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో ఎంటోమాలజీ ఏఈ తనూజ, ఇంచార్జ్ అబ్దుల్ సత్తార్, సూపెర్వైజర్ లత, మహేందర్, శానిటేషన్ సూపెర్వైజర్ కిరణ్ కుమార్ రెడ్డి, యస్ఎఫ్ఏ రమేష్, హెల్త్ డిపార్ట్మెంట్ విజయ్, సీనియర్ నాయకులు నరసింహసాగర్, రూప రెడ్డి, రఫియా బేగం, జబెర్, స్వామి సాగర్, ప్రవీణ్ గుప్తా, ఆంజనేయులు సాగర్, సాయి బాబా సాగర్, తిరుపతయ్య, కృష్ణ, ఆంజనేయులు, రవి, చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 అక్షరం న్యూస్**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శి%చి%శి%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఆ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు

డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వాహకులు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఆ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీచీ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఖ% )నుండి (%ఒ% ) మరియు 22 (2) (%ఖ) ఎ (ఎ), ఎ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %బీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-06-2025 ఉదయం 6:00 నుండి 01-07- 2025 ఉదయం 6 గంటల వరకులి అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వాహకులు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ గారు సూచించారు.

# పేదింటి ఆడబిడ్డ కళ్యాణానికి విజ్ఞన్న యువసేన చేయూత

## మానవత్వాన్ని చాటుకున్నా అల్లం వినోద్ రెడ్డి



**పెద్దపల్లి టౌన్ జూన్ 03 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చీకురాయి రోడ్డు 9వ వార్డులో నివసించే నర్శెట్ల రవి తన కూతురు వేదశ్రీ వివాహం ఉన్న సందర్భంగా నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న విజ్ఞన్న యువసేన నిర్వాహకులు అల్లం వినోద్ రెడ్డి వెంటనే స్పందించి వారి వివాహానికి క్వింటాల్ బియ్యం అందజేశారు పెద్దపల్లి నియోజకవర్గంలో నిరుపేదల వివాహానికి విజ్ఞన్న యువసేన ముందుంటుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్ఞన్నపై అభిమానంతో నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అల్లం వినోద్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చిట్టవేని నా మహేష్ మొట్టపూటల రవి గౌడ్ సంతోష్ రాజు ఎండి ముజాహిద్ పాషా సాయి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పారిశుధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్ టి పి సి మిలినియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో డ్రైయిన్ క్లీనర్ లుగా గా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ 10 లక్షల రూపాయలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రైయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ , ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఇ ఇ రామన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉచిత కుట్టు శిక్షణ శిబిరం

**- రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్ తెలిపారు. రామగుండం స్థానిక 13వ డివిజన్ లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళాభివృద్ధికి ఆర్థికత చేకూరితే మరింత ముందుకెళ్లే అవకాశం ఉందని, ఇందుకు నా వంతు సహాయంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణలో ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో మేము ఎంతగానో నేర్చుకొని మా వంతు సహాయంగా మేము ఆర్థికంగా ముందుకెళ్తామని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత అబాకస్ క్లాసులను కూడా స్టార్ట్ చేశామని, అబాకస్ క్లాసుల ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని భావిస్తూ కటుకు ప్రవీణ్ ఇంత మంచి కార్యక్రమాలకు పూనుకున్నారని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, అధిక సంఖ్యలో బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# బిల్లా శ్రీదేవి కి వసుంధర విజ్ఞానమండలి స్ఫూర్తి పురస్కారం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్ టి పి స అన్నపూర్ణ కాలనీకి చెందిన బిల్లా శ్రీదేవి కి వసుంధర విజ్ఞాన మండలి స్ఫూర్తి పురస్కారం ప్రకటించింది. వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ సందర్భంగా ఈనెల పదవ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమములో ఈ పురస్కారాన్ని అందజేస్తారు. శ్రీదేవికి అవార్డు రావడం పట్ల సీతారామ సేవా సమితి సభ్యులు జి చంద్రకళ కంది సుజాత కే రమాదేవి తదితరులు హర్షం ప్రకటించారు.

# ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / మే 3 / అక్షరం న్యూస్ – : పట్టణ పరిధిలో గల ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా పైపు లైన్ పేరుతో కాలనీలోని రోడ్లను త్రవ్వి పూడ్చకుండా ఉండటం మూలంగా కాలనీ వాసులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజుల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానం కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాయి, జెట్టి నరసింహ రావు, సలవాడి ఎర్రయ్య,నిట్ట నర్సింహరావు, నక్క సత్యం, గుడివాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- ప్రతి ఒక్కరికి రెండు గేదెలు..
- సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు..
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై అధికారులతోసమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్పూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక..







- **మండల పట్టణ అధ్యక్షులు. రాస మల్ల వెంకటేశ్వర్ల (అభి) ..ప్రధాన కార్యదర్శి. ఉప్పెర్ల రామారావు**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/తల్లాడ (అక్షరంన్యూస్)

మంగళవారం తల్లాడ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీలను జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. తల్లాడ పట్టణ అధ్యక్షులు. రాసముల పెద్దబ్బాయి . ప్రధాన కార్యదర్శి రాస మల్ల శివ . ఉపాధ్యక్షులు.రాస మల్ల అప్పారావు, మండల పట్టణ అధ్యక్షులు. రాస మల్ల వెంకటేశ్వర్ల (అభి) ప్రధాన కార్యదర్శి. ఉప్పెర్ల రామారావు ఉపాధ్యక్షులు. కన్యదేవరా రామకృష్ణ

కమిటీలు ఎన్ని కోటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు జిల్లా నాయకులు రావులపాటి ఖమ్మం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ . నగర గౌరవ అధ్యక్షులు 1 నంద్యాల రాము . గౌరవాధ్యక్షులు 2. సురభి సైదులు ఉపాధ్యక్షులు1 శ్రీరాముల విజయ్ . సహాయ కార్యదర్శి సురభి సందీప్ . ప్రచార కార్యదర్శులు కొలిపాక గౌస్ బాబు చిట్యాల సైదు బాబు గారు రాసమాల శ్రీకాంత్ .. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక కమిటీ సభ్యులు తల్లాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం. చేసి, భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు

నా హృదయపూర్వక ధన్యవాదాలు జై నాయి. జై జై నాయి నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి.తల్లాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నాదాలు చేశారు.

# కాల్ శక్తి కంపెనీ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత మందుల పంపిణీ







కరీంనగర్/ చిగురుమామిడి /జూన్ 03 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం లో పాడి రైతులకు కాల్ శక్తి కంపెనీ వారు ఉచితంగా సుమారుగా ఇరువై వేల రూపాయల విలువచేసే మందులను పంపిణీ చేశారు.మంగళవారం పాలకేంద్రం ఆవరణంలో అధ్యక్షులు చింతపుల సాయన్న అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా పశు వైద్య అధికారి సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధిక పాల దిగుబడి రావాలి అంటే ప్రతి రైతు కచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి డి వార్మింగ్ చేయాలని అన్నారు. వాడికి పచ్చిమిత తో పాటు మినరల్ మిక్సర్, కాల్షియం లాంటి వి పాడి పశువులకు అందించినట్టయితే ఆరోగ్యంగా ఉండి అధిక పాలు ఇస్తాయని అన్నారు. కాల్ శక్తి కంపెనీ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పశువులు క్యాల్షియం లోపంతో, లేవలేని పరిస్థితిలో ఉంటాయని, ప్రతిరోజు వాటి పాలు తీయడం ద్వారా వాటి, బలం తగ్గిపోతుందని, అందువల్ల వాటికి కావలసిన మినరల్ మిక్చర్, క్యాల్షియం ఇచ్చినట్లయితే ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. అంతరం 365 రోజుల్లో అత్యధిక పాలు పోసిన పాడి రైతులకు, ప్రథమ పాడి రైతు వీర్ల ఐలయ్య,ద్వితీయ బహుమతి గుడికందుల దాసు కు బహుమతులు కాల్ శక్తీ వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షులు చింతపూల సాయన్న, పశు వైద్యాధికారులు సాంబశివరావు, వేణుగోపాల్ రెడ్డి, రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, డైరెక్టర్లు , సదానందం, సుగుణ, మహేష్, దశర్థం,లక్మన్, రాజి రెడ్డిమరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై 3153 దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో 19 మండలాల పరిధిలోని 37 గ్రామాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజలనుంచి భూ సమస్యలపై 3153 దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం ముందస్తుగా ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, బోనకల్ మండలాలను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన 19 మండలాల్లోని



రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలోని రెవెన్యూ బృందం సందర్శించి భూ హక్కులకు సంబంధించి ఉన్న సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, భూభారతి చట్టం నిబంధనలకు ప్రకారం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.మంగళవారం జిల్లాలోని 19 మండలాల్లోని 37 గ్రామాలలో రెవెన్యూ బృందాలచే సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి 3153 భూ సమస్యలు స్వీకరించామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగినప్పుడు సమస్యలపై దరఖాస్తులు అందించాలని, దరఖాస్తులతో పాటు ప్రజల వద్ద అందుబాటులో ఉన్న ఆధారిత డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి

- **హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**
- **భూ సమస్యలపై 33 దరఖాస్తులు తహశీల్దార్ రమేష్**

కరీంనగర్/ చిగురుమామిడి/ జూన్ 03 (అక్షరం న్యూస్)

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో భూభారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు.కొండాపూర్ గ్రామంలో మంగళవారం భూభారతి కార్యక్రమం నిర్వహించిగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో నేడు వివాదాల్లో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం గ్రామంలోని రైతులు ప్రజలు వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ అధికారులకు తమ భూ సమస్యల దరఖాస్తు ఫారాలు అందజేశారు.దరఖాస్తులను పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని అధికారులు తెలిపారు.భూ భారతి సదస్సులో వివిధ భూ సమస్యలకు సంభందించిన 33 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ ఎం రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తశీసీల్దార్ స్వరూపా రాణి,ఆర్ఐ తార దేవి,అరుణ్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ రెడ్డి,అనిల్,విజయ్,సంతోష్,రికార్డ్ అసిస్టెంట్ శ్వేత,అనిత,ప్రవీణ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిని,గ్రామ పంచాయతీ సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన

- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క
- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ..
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం..
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు...
- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ..
- ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం..





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)


దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు.

లిలిడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.

దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు.

భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,లి ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు.భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు.ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు.

రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూలి భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు.

ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూలి ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రిందసర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..







## ఉద్యోగ విరమణ చేసిన హౌసింగ్ ఏఈ, బొగ్గుల వెంకట రామిరెడ్డికి సన్మానం

**రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/ వైరా (అక్షరంన్యూస్)

ఉద్యోగ విరమణ చేసిన హౌసింగ్ ఏఈ,బొగ్గుల వెంకట రామిరెడ్డి కి శుభాకాంక్షలు ,మీ విశ్రాంత జీవితం ఆనందముగా,ఆరోగ్యంగా ప్రజల మధ్య గడపాలని ఆకాంక్షిస్తున్నాను: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.రెవెన్యూ, గృహనిర్మాణం %aంa% సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి.

గృహ నిర్మాణ సంస్థలో వర్క్ ఇన్స్పెక్టర్ గా %aంa% అసిస్టెంట్ ఇంజినీర్ గా 41 సంవత్సరముల పాటు విజయవంతముగా విధులు నిర్వహించిన బొగ్గుల వెంకట రామిరెడ్డి 31/5/2025 న ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా రాష్ట్ర హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వైరా లో వెంకట రామిరెడ్డి కి వారి గృహము సందర్శించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ, మీ విశ్రాంత జీవితం ఆనందముగా,ఆరోగ్యంగా, ప్రజల మధ్య గడపాలని ఆకాంక్షిస్తున్నాను అని శుభాకాంక్షలు తెలిపినారు. బొగ్గుల వెంకట రామిరెడ్డి హౌసింగ్ మంత్రి తో పాటు కల్లూరు జూనియర్ కళాశాల లో ఇంటర్ విద్యను పూర్తి చేయటం గమనార్హం,ఎన్నో ఏండ్లుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులను 2024 లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హౌసింగ్ ఉద్యోగుల పదోన్నతులు సమస్యలను పరిష్కరించి న్యాయం చేయటం జరిగినది అని ఏఈ, ఎస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న వెంకటరామిరెడ్డి మంత్రికి ఈ సందర్భముగా గుర్తు చేయటం జరిగినది.ఇంకా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ , బొర్రా రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ సుతకాని జైపాల్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జూన్ 03:

మండలంలోని కన్నయ్య పల్లి గ్రామంలో మంతపురి మల్లయ్య మృతి చెందగా జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు మంగళవారం ఆయనపార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.నివాళులు అర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు పగిడిపల అశోక్, గ్రామ నాయకులు నలుగురి ఉపేందర్, మంతపురి అనిల్, భాష పాక కుమార్ నివాళులు అర్పించారు

## ఘనంగా మిట్టపల్లి కిరణ్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతుల పెళ్లిరోజు వేడుక..

**సంబరంగా జరిపిన వైరా ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ కమిటీ..**

**హాజరైన ఆర్యవైశ్య ప్రముఖులు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/వైరా (అక్షరంన్యూస్)

ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య వైరా మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్బి రాజ్యలక్ష్మి దంపతుల పెళ్లిరోజును మంగళవారం వైరాలో ఘనంగా నిర్వహించారు.. ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఈ వేడుక హాజరై దంపతులచే పెళ్లి రోజు కేకును కట్ చేపించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు.. కిరణ్ కుమార్ రాజ్యలక్ష్మి దంపతులు ఆ కుటుంబం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఐశ్వర్యంతో ఉండాలని కిరణ్ కుమార్ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆర్యవైశ్య పెద్దలు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు నూకల శ్రీనివాసరావు (వాసు) నూకల ప్రసాద్ గజ్జల కృష్ణమూర్తి కొల్లా రాంబాబు తోపాటు వైరా ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ సభ్యులు మరియు వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు..

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు






- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రమాద హెచ్చరికలు గ్రామ స్థాయి వరకు
- త్వరగా చేరుకునేలా పటిష్ట చర్యలు..
- ప్రతి గ్రామంలో వల్నరబుల్ ప్రాంతాలు,రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించాలి..
- ప్రతి మండలంలో గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం..
- జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి)పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు.వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోటు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటి కప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు.

ప్రతి ఆపద మిత్రకు అవసరమైన సేఫ్టీ లైఫ్ జాకెట్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఉపయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించాలని అన్నారు.

ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవిన్యూ శాఖ నుంచి వస్తుందని,అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు.

పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో తప్పుడు కమ్యూనికేషన్ జరగకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఎంత మంది ప్రజలు నివసిస్తున్నారు ముందుగా గుర్తించాలని అన్నారు.

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో 12 డివిజన్ లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అక్కడ నష్ట నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి వార్డు లో 20 మంది వాలంటీర్లను గుర్తించి విపత్తు నిర్వహణ శిక్షణ అందించామని అన్నారు. రిలీఫ్ సెంటర్లను గుర్తించి అక్కడ అవసరమైన మౌళిక పరిస్థితులు కల్పిస్తున్నామని, డివిజన్ వారీగా అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు.లిఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి గురువారం మండల/ మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షితంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు.

విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా లి, ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్ పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

# పేదల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రభుత్వ లక్ష్యం





**నేలకొండపల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి : పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సజావుగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలో మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ముజ్జుగూడెం గ్రామంలో రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పశుసంవర్ధక శాఖకు చెందిన సబ్ సెంటర్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, భైరవుని పల్లిలో రూ. 4 కోట్ల 72 లక్షల 50 వేలతో భైరవునిపల్లి నుండి నాచేపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, చెన్నారం గ్రామం ఎస్సి కాలనీల్లో రూ. 22 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బోదులబండ గ్రామం ఎస్సి కాలనీ , ముస్లిం బజార్ లలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిని ఇప్పుడే ప్రారంభించుకున్నట్లు తెలిపారు. గత పాలకులు అందించిన సంక్షేమ పథకాలను కూడా మన ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. రైతులకు దాదాపు రూ. 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని, రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా అందిస్తామని, మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు నాలుగు విడతలుగా రూ. 5 లక్షల రూపాయల సహాయం ఇందిరమ్మ ఇంటి కోసం అందిస్తామని అన్నారు.ముజ్జుగూడెం నుంచి గువ్వలగూడెం రోడ్డు రూ. 2 కోట్ల 60 లక్షలతో మంజూరు చేసామని, త్వరలోనే వాటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విడతలవారీగా అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. శ్రీనివాసరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏడిఏ సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొడ్డ శ్రీనివాసరావు...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను హైదరాబాదు లో వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజా సమస్యలపై గలమెత్తి ప్రజాసేవలో ముందు నడవాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు, అనంతరం ఖమ్మం రాజకీయ భవిష్యత్ కార్యచరణను గురించి కొంతసేపు ముచ్చటించారు,మంచి మనసున్న ప్రజా నాయకుడు హరీష్ రావుకు హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు..

# దాసరి శోభారాణికి నివాళులర్పించిన టీయుడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ

**ఆంధ్రప్రభ రీజనల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన.. టి యు డబ్ల్యూ ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ్ నారాయణ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు.**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జూన్ 3 (అక్షరంన్యూస్)

ఇటీవల హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన దాసరి శోభారాణి కి టి యు డబ్ల్యూ ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామనారాయణ , జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వరరావు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ మోహినుద్ధిన్, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, శివ ,జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు యండి బహుదూర్ , ఐజె యు నాయకులు అక్కి శెట్టి రవితేజ, పాటిబండ్ల మహేష్, గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, పగడాల వెంకటకృష్ణ, కుప్పాల నిర్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం. ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రుడి కుటుంబానికి మంగళవారం రూ .20000 ఆర్థిక సహాయం అందజేశారు. తనతో పాటు చదువుకున్న నిరుపేద కుటుంబానికి చెందిన తొర్లపాటి సంతోష్ భార్య గత రెండు సంవత్సరాల క్రితం మృతి చెందగా అతని కూతురు తొర్లపాటి వర్షిని 9వ తరగతి చదువుతుండగా, వర్షిని పేరుతో రూ.20,000 ఐదు సంవత్సరాలు పాటు ఎస్బిఐ బ్యాంకులో డిపాజిట్ చేయనైనది. తల్లాడ ఎస్బిఐ మేనేజర్ ఫణికుమార్ చేతుల మీదుగా డిపాజిట్ చెక్కును పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుల కరుణాకర్ రెడ్డి, గుడిపల్లి నారాయణ, కో పెల అప్పారావు, నంబూరు శ్రీనివాసరావు, మేడి శ్రీనివాసరావు, బండారు జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్ కు మంచి స్పందన తాసిల్దార్ రాజు కుమార్






ఓదెల/ పెద్దపల్లి జూన్ 03(అక్షరం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు పెట్టి భూముల సమస్యలు రైతుల సమస్యలు ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకోవడంతో ఈరోజు మండలంలోని నాంసానిపల్లి మరియు చానగొండ గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు మంచి స్పందన వచ్చిందని తాసిల్దార్ దిరాజ్ కుమార్ అన్నారు వివిధ రకాల దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని అందులో చానకొండలో 116 దరఖాస్తులు మరియు అదే విధంగా నాంసానిపల్లిలో 36 దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని వాటిని త్వరగా తిన పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఈ రెవెన్యూ సదస్సుల వల్ల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం అవుతుందని రైతులంతా సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని ఈ రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తాసిల్దార్ పేర్కొన్నారు

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనాలకు రైతులకు అందించిన అధికారులు



ఓదెల/ పెద్దపల్లి జూన్03(అక్షరం న్యూస్) ఓదెల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాయనమైన విత్తనం అనే కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ విశ్వవిద్యాలయం తెలంగాణ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్త విజయభాస్కర్ మరియు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన కెఎన్ఎమ్ 7715 రకం మరియు కేఎన్ఎమ్ 12510 మరియు 118 మరియు 1638 అన్ని రకాల వరి విత్తనాలు మరియు ఎం జి జి 295 రకం పెసర విత్తనాలను వ్యవసాయ అధికారులు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన ప్యాకెట్ల చొప్పున రైతులకు అందజేశారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతు సోదరులు ప్రభుత్వం చేపట్టిన నాణ్యమైన విత్తనాల సరఫరా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా మండలంలోని 11 రెవెన్యూ గ్రామాలకు గాను 22 వరి రకాలు 11 పెసర విత్తనాలు మినీ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు అధికారులు చెప్పారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్ ఏవో భాస్కర్ ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

# కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే . రవి కుమార్ , ఏఓ ఎండి .తాజుద్దీన్ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణీ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/తల్లాడ (అక్షరంన్యూస్)

నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం మంగళవారం తల్లాడ రైతువేదిక నందు వ్యవసాయ శాఖ, వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన విత్తుకొద్దీపంట కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతులకు వరి వరంగల్ -44 (సిద్ది) అనే రకం మరియు పెసర రకం (ఎం జి జి 385 )అనే రకాన్ని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే . రవి కుమార్ , మండల వ్యవసాయ అధికారి ఎండి .తాజుద్దీన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశం యూనివర్సిటీ నుంచి యూనివర్సిటీలో తయారైన మూల విత్తనాలను(ఫౌండేషన్ సీడ్ ) రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు త్రివేణి, నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఉక్కు పాదం అమ్మినా తయారు చేసిన కఠిన చర్యలు ఎస్సై రమేష్



ఓదెల/ పెద్దపల్లి జూన్ 03(అక్షరం న్యూస్) అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గుడుంబా స్థావరాలపై దాడి చేసి 500 లీటర్ల బెల్లం పానకం ఐదు లీటర్ల గుడుంబానం స్వాధీనం చేసుకొని పలువురుపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు స్థానిక వివరాలకు వెళ్తే పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొలనూరు గ్రామంలో ఓ ఇంట్లో గుడుంబా తయారు చేస్తున్నారని సమాచారం అందడంతో తమ సిబ్బందితో ఎస్సై దీకొండ రమేష్ గుడుంబా స్థావరాలపై దాడి చేసి 500 లీటర్ల బెల్లం పానకం మరియు ఐదు లీటర్ల గుడుంబా ను పట్టుకొని బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబాను పట్టుకొని దాని తయారు చేస్తున్న బోధస్ పద్మ భర్త పేరు సదయ్య 40 సంవత్సరాలు కులం వడ్డెర అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకరాపాలకు పాల్పడితే ఎంతటి వారనైనా విడిచిపెట్టి లేదని చట్టం తన పని చేసుకుపోతుందని గ్రామాలలో పేకాట కోడిపందాలు ఆన్లైన్ బెట్టింగులు క్రికెట్ బెట్టింగ్లు బహిరంగ ప్రదేశంలో జూదం అదేవిధంగా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏదైనా సమాచారం ఉంటే ఎస్సై నెంబర్ 8712656514కి కాల్ చేయాలని సూచించారు కాల్ చేసిన వ్యక్తులను గోపియంగా ఉంచబడునని అన్నారు కొత్త మనుషులు తిరిగిన అనుమానం వచ్చిన పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

# తన ఏడేళ్ల కుమారుడుతో భర్త ఇంటి ముందు నిరసన చేపట్టిన వాణి..





- **విచారణ చేపట్టిన పోలీసులు..**
- **నాగేశ్వరావు తో పాటు మరో యువతని పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 3/ తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్సూర్ తండా గ్రామంలో భూక్య నాగేశ్వరరావు అనే వ్యక్తి తనను వివాహం చేసుకొని మోసం చేసి మరో యువతితో సహజీవనం చేస్తుండగా ఇంట్లో బంధించి మొదటి భార్య గుగులోతు వాణి ధర్నా చేపట్టారు కొనిజర్ల మండలం రాజ్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ వాణి ని తల్లాడ మండలం మల్సూరు తండాకు చెందిన భూక్య నాగేశ్వరరావు వివాహ మాడారు.

వివాహ సమయంలో 10 లక్షల పైగా కట్నం తీసుకుని వివాహం అనంతరం వరకట్న వేధింపులతో తనను వేధింపులు గురి చేస్తూ మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులు గురిచేస్తుండగానే తనకు కుమారుడు జన్మించాడని అప్పటినుంచి తనను పట్టించుకోకుండా వేధింపులు గురిచేస్తుండటంతో కొనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అప్పట్నుంచి పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించి కోర్టు ద్వారా న్యాయం చేయాలని ఆమె ఫిర్యాదు చేయటంతో నాగేశ్వరరావు ఆమెకు ఎలాంటి సహాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ మరో యువతని వివాహమాడి సహజీవనం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం చేస్తామంటూ ధర్నాను విరమింప చేశారు. అనంతరం ఇంట్లో నిర్బంధించిన భర్త నాగేశ్వరరావు తో పాటు మరో యువతుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609